మనం వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
శుక్రవారం, నవంబర్ 3, 2023 పేజీలు :



# కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి





హనుమకొండ, నవంబర్ 2, మనం న్యూస్ : మన పిల్లల భవిష్యత్తు కోసం, కబ్జాలు లేని నగరం కోసం, దౌర్జన్యం లేని పాలన కో, వరద ముంపు లేని వరంగల్ పశ్చిమ కోసం కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని హన్మకొండ 54 వ డివిజన్ ప్రజాదీవన పాదయాత్రలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ప్రజాదీవెన పాదయాత్ర పాత ఆర్టిఏ ఆఫీస్ దగ్గర నుండి ప్రారంభమై టివి 9 ఆఫీస్, సాయినగర్, ప్రేమనగర్, స్వామి గణపతి టెంపుల్, మీదుగా సాగి పోచమ్మకుంట వద్ద ముగిసింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వరంగల్ నగరం బిఆర్ఎస్ పాలనలో 20 ఏళ్ళు వెనక్కి వెళ్ళింది. కేసీఆర్ ఇస్తానన్న నిధుల్లో ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా జాప్యం చేశారు. వరంగల్ నగర అభివృద్ధి చేయాల్సిన నిధుల్లో 30 శాతం కమీషన్ ఇస్తూ కార్పొరేట్ వ్యవస్థకు కాంట్రాక్టర్లకు అప్పనంగా అప్ప చెబుతున్నారు. స్మార్ట్ సిటీ నిధుల్లో జరిగిన అవకతవకలను బహిర్గతం చేస్తాను. ఈ ప్రాంతంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువ కులను, విద్యార్థులను డ్రగ్స్ గంజాయి వ్యసనానికి బానిసలుగా చేసి విచ్చల విడిగా మత్తు -మిగతా 2లో

### దేవుడు లేని ఊరు లేదు....

# కేసీఆర్ పథకాలు లేని గ్రామం లేదు

- కాంగ్రెసోళ్లు కల్లేబోల్లి కథలు చెప్తారు వినకండి
- పెంబర్తి గ్రామం జనగామకు ముఖద్వారం
- కెసిఆర్ పంపిన మీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి
- పెంబర్తి ఎల్లంల గ్రామాలలో పల్లా ప్రచారం.. పల్లాకు జననీరాజనం





జనగామ, నవంబర్ 2, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో దేవుడు లేని గ్రామాలు ఎలాగైతే ఉండవో కెసిఆర్ పథకాలు అందని గ్రామం ఎక్కడ వెతికినా దొరకదని జనగామ టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ మండలం సిద్ధంకి, ఎల్లంల, గ్రామాలలో టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామ గ్రామాన పల్లాకు బోనాలు కోలాటాలతో మహిళలు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలు త్వరలోనే పూర్తి చేసుకుందామని అన్నారు. ఎన్నికల సమయంలో కనబడుతున్న కాంగ్రెస్ నాయకులు కథలు చెబితే -మిగతా 2లో

# తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

- ఏ రాష్ట్రంలో లేని విధంగా పథకాల అమలు
- రైతుల సాగునీటి కొరత తీర్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుంది
- స్టేషన్ఘన్పూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఎమ్మెల్సీ కడియం శ్రీహరి





రఘునాథపల్లి, నవంబర్ 2, మనం న్యూస్ : తెలంగాణ ప్రజల రాత మార్చిన విధాత సీఎం కేసీఆర్ అని స్టేషన్ ఘన్పూర్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. గురువారం మండలంలోని రామన్నగూడెం, కోడూరు,కన్నాయిపల్లి, గబ్బెట, మల్లంపల్లి,శివాజీ నగర్, కంచనపల్లి గ్రామాల్లో నిర్వహించిన బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా కడియం శ్రీహరి హాజరై మాట్లాడారు...తెలంగాణ రాష్టం వచ్చిన తొమ్మిది ఏళ్లలో రైతులను రాజులుగా చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగా నాణ్యమైన 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, అందుబాటులో ఎరువులు, పండించిన పంటలకు గిట్టుబాటు ధరను కల్పించడంతో నేడు దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ పేరొందిందని అన్నారు. అడపిల్ల పుడితే కుటుంబనికి భారంగా భావించే రోజుల్లో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారల్,కేసీఆర్ కిట్లు, మగబిడ్డ పుడితే -మిగతా 2లో

### కాంగ్రెస్ పార్టీతోనే

# అభివృద్ధి సాధ్యం

- కడియం స్థానికేతరుడు
- అధికారం కోసమే ఆ పార్టీలో చేరాడు..
- తెరాస జెండా పట్టిన కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేశాడు
- కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర



ధర్మసాగర్, నవంబర్ 1, మనం న్యూస్ : కాంగ్రెస్ పార్టీతోనే గ్రామా ల అభివృద్ధి సాధ్యమని , కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర అన్నా రు. ధర్మసాగర్ మండల లోని తాటికా యల, రాయగూడెం, కాష గూడెం, క్యాతంపల్లి ,జానకిపురం గ్రామంల్లో -మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు...

**మొదటి పేజీ తరువాయి....** పదార్థాలు అమ్మకాలను పెంచి పోషిస్తున్నారు. నేను గెలిచినా వెంటనే నగరంలో పేరుకు పోయిన డ్రగ్స్ మాఫియాను సమూలంగా నిర్మూలించేందుకు సాయశక్తుల కృషి చేశాను. కట్టించి పక్కకు పెట్టిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను నేను గెలిచిన మరుక్షణమే అర్హులైన పేద ప్రజలకు పంపిణి చేస్తాను. ఈ కార్యక్రమంలో డివిజన్ అద్యక్షుడు కొండుక ప్రదీప్ కుమార్, వరంగల్ పార్లమెంట్ అబ్జర్వర్ రవీంద్ర ఉత్తం రావు దాల్వి, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, టిపిసిసి అధికార ప్రతినిధి కూచన రవళి, కూర వెంకట్, గుంటి స్వప్న, వరుణ్ గౌడ్, నల్ల సత్యనారాయణ, సిరబోయిన సతీష్, నిఖిల్ కుమార్, శ్యాం, డి సుమన్, డి మహేష్, సి.హెచ్ ప్రశాంత్, రాజి రెడ్డి, రమేష్, సునీల్, రహీమున్నిసా బేగం విష్ణువర్ధన్ రెడ్డి, గోదా రెడ్డి, బంక సరళ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ పులి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే ...

**మొదటి పేజీ తరువాయి....** కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గుర్రపు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అన్ని వర్గాల ప్రజలు అనేక ఉద్యమాలు చేయడం జరిగిందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. స్థానికేతరుడైన కడియం శ్రీహరి గతంలో తెరాస జెండా పట్టిన కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేశాడని, ఆ పార్టీ కార్యకర్తలు ఇప్పటికి మర్చిపోలేదని ఆమె అన్నారు. అధికార దాహంతోనే స్థానికేతరుడైన కడియం శ్రీహరి మళ్లీ ఆ పార్టీలోనే చేరాడని ఆమె ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలుగా పదవులను అనుభవిస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ,ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య గ్రామాల్లో అభివృద్ధి చేసింది శూన్యమని ఆమె అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదని ఆమె అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయే తప్ప, ఒక్క గ్రామంలో కూడా ఒక్క డబుల్ బెడ్ ఇల్లుకట్టేయలేదని ఆమె అన్నారు. గ్రామాల్లో అభివృద్ధి లేదుగానీ, గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు మాత్రం విచ్చలవిడిగా ఉన్నాయని ఆమె అన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ప్రజా సంక్షేమం కోసం, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం, చేయూత పథకాలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, రావుల భూపాల్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లేనిన్, మండల ఎస్సీ సెల్ నాయకులు బిక్షపతి, మండల మహిళా అధ్యక్షురాలు మొట్టె యామిని పాల్గొన్నారు.

## నవంబర్ 3 నుంచి నవంబర్ 10 వరకు నామినేషన్‌లు స్వీకరణ



**ములుగు, నవంబర్ 2, మనం న్యూస్ :** నవంబర్ 3 న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో నామినే షన్ల ప్రక్రియ మొదలై నవంబర్ 10 వరకు నామినేషన్ లు స్వీకరించ నున్నట్లు, నామినేషన్ పత్రాలు సమర్పణ సమయంలో అభ్యర్థులు జాగ్రత్తలు పాటించాలని ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్ అన్నారు. గురువారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణపై ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్ మీడియా సమావేశం నిర్వహించి చేసిన ఏర్పాట్లను వివరించారు. ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ 9 న విడుదల చేసిందని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టు దిట్టంగా అమలు చేస్తున్నామని, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల పరిశీలన కోసం నియోజకవర్గం పరిధిలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్స్ , వీడియో వీవింగ్ బృందాలు అకౌంటింగ్ బృందాలను ఏర్పాటు చేశామని, అక్టోబర్ 31 వరకు నూతన ఓటరు దరఖాస్తుకు అవకాశం కల్పించామని, పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3 న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, నామినేషన్ పత్రాలను నవంబర్ 3 నుంచి 10 వరకు పని దినాలలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో స్వీకరిస్తామని అన్నారు.

## ఎంసిఎంసి సెంటర్‌ను సందర్శించిన అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డిఎస్ వెంకన్న




**ములుగు, నవంబర్ 2, మనం న్యూస్ :** రాష్ట్ర శాసన సభ ఎన్నికలను నేపథ్యంలో కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్, (ఎంసిఎంసి)ను అదనపు కలెక్టర్ లోకల్ బాడీ డిఎస్ వెంకన్న గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఈ సెంటర్ ద్వారా మీడియాకు సమాచారం అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసిఎంసి) ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనల వంటి వాటి పై తక్షణమే స్పందించడం జరుగుతుందని అలాగే లోకల్ కేబుల్ ఛానెల్స్ లో వచ్చే వార్తలను పూర్తిస్థాయిలో రికార్డు చేపడుతున్నాయని తెలపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక నిఘా ఉంచామని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.వార్తా పత్రికలు, ఈ-పేపర్‌లు, టెలివిజన్ ఛానెల్‌లు, స్థానిక కేబుల్ నెట్‌వర్క్ లు, సోషల్ మీడియా, సంక్షిప్త సందేశాలు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎంసిఎంసి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండి రఫిక్, ఎం సిఎంసి విభాగం సిబ్బంది, ఎస్ సత్యనారాయణ నాయబ్ తహశీల్దార్ ఎస్ భవిత సీనియర్ అసిస్టెంట్, పి సురేష్, ఎన్ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ఎండి ఫిరోజ్ పాషా, ఏపిఓ బి వెంకటేశ్వర్లు అడ్మిన్ అసిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

### దేవుడు లేని ఊరు లేదు....

# కేసీఆర్ పథకాలు లేని గ్రామం లేదు



**మొదటి పేజీ తరువాయి....** నమ్మవద్దని నమ్మితే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. శారీర దారుఢ్యం కోసం గ్రామాల్లో నిర్మాణం చేసుకుంటున్న క్రీడా ప్రాంగణాలను సొంత పైసలు పెట్టి అభివృద్ధి చేసుకుంటానని అన్నారు. త్వరలోనే డబల్ బెడ్ రూమ్ లోని మౌలిక సదుపాయాలను పూర్తి చేసుకుంటామని అన్నారు. మన ఊరి మనబడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ప్రజారోగ్యం కోసం గ్రామంలో పల్లె దవఖానలను తీసుకొచ్చే బాధ్యత నాదని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం అధిష్టానం వద్ద ప్రత్యేక పండుగ తీసుకొస్తామని అన్నారు. పద్మశాలీల కోసం చేనేత బీమా తో పాటు రంగును రసాయనాలను 50 శాతం సబ్సిడీ కింద ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నారని అన్నారు. అభివృద్ధి చేస్తున్న కేసీఆర్ ను దీవించే బాధ్యత మీదని అలాగే మీ భాగోగులను చూసుకునే బాధ్యత మాదని అన్నారు. జనగామ కు వచ్చిన దళిత బంధు పథకాన్ని మరో రెండింతలుగా తీసుకువచ్చే బాధ్యత నాదని అన్నారు. నిరుద్యోగులున్న ఈ ప్రాంతాన్ని నిరుద్యోగ నిర్మూలన కోసం ఇండస్ట్రీని నెలకొల్పుకుంటామని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ను త్వరలోనే తెచ్చుకుందామని అన్నారు. ఫామ్ ఆయిల్ ఇండస్ట్రీ రైస్ ఇండస్ట్రీ, నిరుద్యోగ నిర్మూలన కోసం ఐటి అబ్ ను తెచ్చే ప్రయత్నం చేస్తామని అన్నారు. నర్సింగ్ పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలను నిర్మాణం చేసుకుందామని హామీ ఇచ్చారు. ఆసరా పెన్షన్లను ఐదువేల రూపాయలకు పెంచుకుందామని అలాగే దివ్యంగులకు కూడా 6 వేల రూపాయల పెన్షన్ పెంచుకునేందుకు నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సౌభాగ్య లక్ష్మి కింద 3000 రూపాయలను అందించబోతున్నారని అన్నారు. గ్రామంలో ప్రతి వారికి సంక్షేమ పథకం అందే విధంగా కేసీఆర్ నిర్ణయం తీసుకుంటున్నారని అన్నారు. ఇంతకుముందు ఉన్న పెన్షన్ కంటే మూడు, నాలుగు రెట్లుగా పెంచింది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. ఇంతకుముందు పోగొస్తే కళ్ళకు నీళ్లు వచ్చేది కానీ కట్టెల పొయ్యి లేకున్నా గ్యాస్ ధర పెరగడంతో కన్నీళ్లు పెట్టుకుంటున్నారని అన్నారు. ఎన్నికల తర్వాత గ్యాస్ బండకు 400 రూపాయలు మాత్రమే ఉంటుందని అన్నారు. ఎన్నికల తర్వాత అందరికీ సన్నబియ్యం అందిస్తామని, అన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి దీపిక, బాల్నే సిద్దులు విజయ, సర్పంచ్ ఆంజనేయులు వీరేందర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధికి మారుపేరైన పల్లా రాజేశ్వర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీఆర్ స్వయంగా జనగామ అభ్యర్థిగా పంపించాడని ఇందుకు అభివృద్ధి కోసం భారీ మెజార్టీతో పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే జనగామను రాష్ట్రంలో నంబర్ 1 గ నిలుపుతాడని అన్నారు.

# తెలంగాణ అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యం

**మొదటి పేజీ తరువాయి...** రూ. 12 వేలు, అడబిడ్డ పుడితే రూ. 13 ఆర్థిక సహాయం అందించడంతో పాటు తల్లి- బిడ్డలను పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వ వాహనంలో ఇంటికి చేరుస్తున్న మనసున్న మారాజు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఈ పథకాల్లో ఏ ఒక్క పథకం కూడా అమలు చేయడంలేదన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ గుజరాత్ లో రూ.8 వందలు , కర్నాటకలో కాంగ్రెస్ రూ. 12 వందల పెన్షన్ ఇస్తున్నారని అన్నారు. కర్ణాటక ఎన్నికల్లో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాటిని అమలు చేయక అక్కడి ప్రజల్ని మోసం చేసి ఎన్నికల్లో గెలిచి, మళ్ళీ అదే కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో ఎన్నికలు రాగానే ప్రజలను మోసం చేసేందుకు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పుతూ ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ కే గ్యారంటీ లేదు మరి ఆరు గ్యారెంటీ పథకాలను ఎలా నెరవేరుస్తారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల వేళ విపక్ష పార్టీల మోసపూరిత మాటలతో ప్రజలను మభ్య పెట్టాలని చూస్తున్నారని వారి మాటలు నమ్మి ప్రజలు మోస పోవద్దని అన్నారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి ఒక్కసారి తనకు అవకాశామిచ్చి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటు వేసి అత్యదిక మెజార్టీతో గెలిపించండి, అభివృద్ధి అంటే ఏంటో చూపి స్తానని కడియం ప్రజల్ని కోరారు.ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మారుజోడు రాంబాబు,వై కుమార్ గౌడ్, జెడ్పిటిసి బొల్లం మణికంఠ (అజయ్),బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్,సర్పంచుల ఫోరమ్ జనగామ జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య,బిర్రు మధు,మడ్లపల్లి సునీత రాజు, తిప్పారపు రమ్య, తిప్పారపు మమత, దొరికినల రమాదేవి,గైన్ శ్రీనివాస్, వడ్లకొండ, శివప్రసాద్,పొన్నం జనార్ధన్ రంజాన్ శేరి రాజిరెడ్డి సంజీవ నాయకులు యువజన నాయకుడు లోనే శ్రవణ్, హుస్సేన్ నాయక్, బిక్కు నాయక్, బొంగు ఐలయ్య,రంగు అంజయ్య గౌడ్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**టేకుమట్ల, నవంబర్ 2, మనం న్యూస్:** భూపాలపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామ శివారులోని అమ్మ గార్డెన్లో బిజెపి మండల అధ్యక్షుడు దేశెట్టి గోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్, ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడుతూ భూపాలపల్లిలో ఈసారి ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. నియోజకవర్గంలో కుటుంబ పాలన నడుస్తుందని అన్నారు.



ఈసారి ఓటుతో తెరాసకు బుద్ధి చెప్పాలని అన్నారు. గండ్ర వెంకటరమణరెడ్డి, గండ్ర సత్యనారాయణరావుకు ఓటు వేసి ప్రజలు మోసపోవద్దని అన్నారు. నిలకడ లేని వ్యక్తులకు అధికారం ఇస్తే దోచుకతింటారని పొరపాటున ఓటు వేస్తే గండ్ర సత్యనారాయణ రావు టిఆర్ఎస్ పార్టీలో చేరుతారని మళ్ళీ ఇద్దరు గండ్రలు ఒకటే అవుతారని అన్నారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీలోకి వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన కొంతమంది మహిళలు వివిధ పార్టీ నాయకులు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి, చదువు రాంచంద్రారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు, బండారి సమ్మయ్య, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేవైఎం మండల అధ్యక్షుడు కోలుగురి రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ నేత గాజుల మల్లయ్య గౌడ్ చూపు ఎటువైపో..?

**- వలసవాదుల అవమానాలు భరించలేకే పార్టీ మారనున్నారా..?**

**మొగుళ్లపల్లి, నవంబర్ 2, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించినప్పటి నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీలో చేరి, 2001 సంవత్సరం నుండి 2016 సంవత్సరం వరకు టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా, అనంతరం మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ పార్టీ ప్రతిష్టతకు విశేష కృషి చేసిన గాజుల మల్లయ్య గౌడ్ చూపు ఎటువైపోనని మండలంలో చర్చించుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామానికి చెందిన గాజుల మల్లయ్య గౌడ్ సమైక్యాంధ్రలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై పోరాడేందుకు నాటి ఉద్యమ నేత ముఖ్యమంత్రి కేసీఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీలో 2001 సంవత్సరంలో చేరారు. అప్పటినుండి తెలంగాణ ఉద్యమ నేతగా పేరొంది గ్రామంలోని యువకులను, రైతులను, మహిళా సోదరీమణులను, విద్యార్థులను ఇలా అన్ని వర్గాలకు చెందిన ప్రజలను కలుపుకొని పోయి తెలంగాణ ఉద్యమాన్ని పటిష్టం చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించారు. మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ప్రధాన అనుచరుడిగా గ్రామంలో పేరు సంపాదించుకున్నారు. కానీ ప్రస్తుతం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరినప్పటి నుండి తనకు పార్టీలో తగిన గుర్తింపు లేకపోవడం, పార్టీలో అవమానాలు జరగడంలాంటివి భరించలేక ఆయన పార్టీని వీడెందుకు సిద్ధమైనట్లు తన అనుచరుల ద్వారా తెలిసింది. గాజుల మల్లయ్య గౌడ్ కు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రజా ప్రతినిధులతో పాటు తెలంగాణ ఉద్యమకారులతో సత్సంబంధాలు కలిగి ఉండడం, పర్లపల్లి గ్రామంలో మంచి పట్టు ఉండడంతో ఆయన పార్టీ మారితే ఎమ్మెల్యే గండ్రకు భారీ షాక్ తగిలే ప్రమాదం ఉంది. ఆయనతో కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

# పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళి ప్రసాద్ రావు

**పరకాల, నవంబర్ 2, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళీ ప్రసాద్ ను ప్రకటించడంతో గురువారం రోజు పరకాల పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి పార్టీ బిసి ముఖ్యమంత్రిని ప్రకటించడంతో తెలంగాణ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టి, బీసీ ప్రజలందరూ ముక్తకంఠంతో రాష్ట్రంలో బిజెపి పార్టీని



గెలిపించిన కృషి చేస్తున్నారు. అందులో భాగంగా పరకాల నియోజకవర్గంలో సైతం బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ పేరు ప్రకటించడంతో పరకాల బహుజనులందరూ ఎమ్మెల్యేగా బీసీ అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ను గెలిపించేందుకు సిద్ధమయ్యారని రాబోయే ఎన్నికల్లో పరకాలలో గెలిచేది బిజెపి పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, మోర్చాల అధ్యక్షులు గోనెల నరసింహ, ఆకుల రాంబాబు, పాలకుర్తి ప్రతాపు, నాయకులు ధర్నా నారాయణ దాసు, దుబాసి వెంకటస్వామి, బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, పిట్ట కిషోర్, ముత్యాల దేవేందర్, బలభద్ర రాజు, ఒంటేరు వీరేష్, పుల్లట్ల కృపేందర్ రెడ్డి, చెరిపల్లి సునీల్, చెక్క నాగరాజు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రెబల్ అభ్యర్థిగా రాజనాల శ్రీహరి నేడు నామినేషన్



**వరంగల్, నవంబర్ 2, మనం న్యూస్ :** నేడు 3/11/2023 శుక్రవారం రోజున ఉదయం 10:30 నిమిషాలకు వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లో వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నుండి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్నట్లు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి తెలిపారు. వ్యాపారస్తులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, కుల సంఘాల నాయకులు, చిన్ననాటి మిత్రులు, శ్రేయోభిలాషులు అందరూ మున్సిపాలిటీ కార్పొరేషన్ కు వచ్చి తనను ఆశీర్వదించాలని కోరుకున్నారు.

## ఉదయం కాంగ్రెస్..సాయంత్రం బిఆర్ఎస్ పార్టీ

**-పూటకో పార్టీ మారుతున్న ఓటర్లు**

**-పరేషాన్ లో రాజకీయ నాయకులు**



**లింగాల ఘణపురం, నవంబర్ 2, మనం న్యూస్ :** గ్రామాలల్లో ఓటర్లు రాజకీయ నాయకులను పరేషాన్ చేస్తున్నారు ఉదయం ఒక పార్టీ సాయంత్రం అయ్యేసరికి మరొక్క పార్టీ మారుతున్న సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వేళ్ళుతే మండల కేంద్రంలోని హమాలీ కార్మికులైన బోయిని కుమార్, బోయిని శంకర్, ఎడ్ల వెంకటేష్, సోమ ఎల్లయ్య, ఏదునూరి మల్లేశం అనే వీరు ఉదయం జనగామ పట్టణంలోని ఓ పంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు. ఈ విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ నాయకులు సాయంత్రం హమాలి కార్మికులను తీసుకువచ్చి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్పించుకున్నారు. వీరంతా మా పార్టీ వారే కానీ కాంగ్రెస్ నాయకులు తీసుకువెళ్లి పార్టీ కండువాలు కప్పారని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఇట్టి విషయం పై కాంగ్రెస్ మండల అధ్యక్షులు శివ కుమార్ మాట్లాడుతూ వారు స్వచ్ఛందంగా వచ్చి మా పార్టీలో చేరినారు అని, అలాగే పార్టీలో చేరే క్రమంలో జై కాంగ్రెస్ అని కూడా అన్నారని తేలిపారు. దానికి సంబంధించిన వీడియోలు కూడా ఉన్నాయని తెలిపారు.



# బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించండి

**మొగుళ్లపల్లి, నవంబర్ 2, మనం న్యూస్ :** దేశంలో, రాష్ట్రంలో నియంతృత్వ పోకడలతో అవినీతి దోపిడీ చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కాంగ్రెస్ పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు పడిదల ప్రకాష్ రావు అన్నారు. గురువారం ఆయన కాంగ్రెస్ బృందంతో కలిసి మొగుళ్లపల్లి మండల



కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మద్యానికి,నోటుకు, కులానికి, మతానికి లోబడకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.%శ్రీ% తెలంగాణలో ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతమైన తెలంగాణ సమాజాన్ని నిర్మించుకోవచ్చన్నారు. గత ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదో నిలదీయాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఎక్కడని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, దళిత బంధు, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, పంటల బీమా, ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, 15 లక్షల నల్లధనం అంశాలపై పాలకులను నిలదీయాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు హనుమంతుని తోకల పెరుగుతున్నాయే తప్ప పరిష్కారం లేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, మండల అధికార ప్రతినిధి నిరటి మహేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు అన్నారెడ్డి, నాయకులు బండారి బిక్షపతి, వనం తిరుపతి, వనం రాకేష్, కొడారి పెద్ద రాజు శంకర్ పాల్గొన్నారు.

## వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలవనున్న జర్నలిస్ట్ అయిత ప్రవీణ్



**వర్ధన్నపేట, నవంబర్ 2, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఎన్నికల్లో వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యే పట్టణానికి చెందిన అభ్యర్థిగా సీనియర్ జర్నలిస్ట్ అయిత ప్రవీణ్ కుమార్ బరిలో నిలవనున్నారు.గురువారం నియోజకవర్గ కేంద్రంలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో అయిత ప్రవీణ్ కుమార్ ఎన్నికల అధికారుల నుండి నామినేషన్ పత్రాలను పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఈ అవకాశం ద్వారా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.ఎన్నికల సంఘం నుండి ఆమోదం పొందిన పార్టీ అభ్యర్థిగానైనా లేదా స్వతంత్ర అభ్యర్థిగానైనా పోటీ చేస్తానని అన్నారు.ఈనెల 5,7 తేదీల్లో మూడు సెట్ల నామినేషన్ దాఖలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

(ఫోటోలు 2 వరంగల్ 27,28)

## వివిధ పార్టీల నుండి భారీగా బిఆర్ఎస్ పార్టీ లో చేరికలు

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పెద్ది**



**చెన్నారావుపేట, నవంబర్ 2, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలం పాపయ్య పేట గ్రామంలో గురువారం కాంగ్రెస్, ఏం సిపిఐ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు భారీగా నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేసిన పెద్ది . అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కాడి నుండి చేపట్టిన సంక్షేమ పథకాలు ఇతర ఏ పార్టీ వల్ల సాధ్యం కాలేదని కులం మతం పార్టీలకు సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ దే అన్నారు. నర్సంపేట నియోజకవర్గానికి ఏ పార్టీ అధికారంలో ఉన్న చేయనటువంటి అనేకమైన అభివృద్ధి పనులు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగాయని, రెండోసారి మిమ్మల్ని నమ్ముకొని నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబడ్డ నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి మళ్లీ అసెంబ్లీలో అడుగు పెట్టే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేస్తాడని బలంగా నమ్ముతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు.

# బీపీ గోలీలు అడిగితే... షుగర్ మందులు ఇచ్చారు..!!





**-అపస్మారక స్థితిలోకి వెళ్లిన మహిళ !!**

**-ప్రభుత్వ ఏఎన్ఎం నిర్వాకం !!**

**-మరికాల గ్రామంలో ఘటన !!**

**వెంకటాపురం నూగురు, అక్టోబర్ 2, మనం న్యూస్ :** కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలిక వూడినట్లుగా.. రోగం ఒకటైతే మందు మరొకటి ఇవ్వడంతో ఓ మహిళ స్థితిలోకి వెళ్లిన సంఘటన మండల పరిధిలోని మరికల గ్రామంలో జరిగింది. బాధితురాలి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... మరి కాల గ్రామానికి చెందిన పబ్బా లక్ష్మి ఐదు రోజుల క్రితం కాను అధిక బీపీతో బాధపడుతూ ఉండడంతో మరి కాల గ్రామంలోని పల్లె దవాఖానికి వెళ్ళింది. అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎంతో తన ఆరోగ్య పరిస్థితి వివరించింది. తనకు బీపీ ఎక్కువగా ఉన్నట్లు, గుండె దడగా ఉండి కొట్టుకుంటున్నట్లు అనిపించిందని సదర్ బాధితురాలు వివరించింది. దీంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం బాధితురాలికి టాబ్లెట్లు ఇచ్చింది. అవి తీసుకొని ఇంటికి వెళ్లి ప్రతిరోజు ఉదయం ఆహారం తీసుకున్న తర్వాత ఆ మందులను బాధితురాలు వేసుకున్నది. ఐదు రోజులుగా అవే మందులు వాడుతుండగా గురువారం పద్మ పరిస్థితి మరింత వికటించింది. కనీసం నిలబడే రూపాయి కూడా లేదని, కుటుంబ సభ్యులకు చెప్పి కూలబడిపోయింది. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు గురువారం మధ్యాహ్నం వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు. ట్యాబ్లెట్లను పరిశీలించగా అవి షుగర్ మందులు కావడం విశేషం. ఆ మాత్రను గమనించిన కుటుంబ సభ్యులు బీపీ గా ఉందని ఏఎన్ఎం వద్దకు వెళితే షుగర్ మందులు ఇచ్చిందంటూ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిపై వాగ్వాదానికి దిగారు. అప్పటికే విధుల్లో ఉన్న సిబ్బంది ఆమాత్రం వాయిద్యాలు వద్ద నుండి తీసుకొని డస్ట్ బిన్ లో వేసేశారు. తమ సిబ్బంది బిపి టాబ్లెట్లు ఇచ్చారని షుగర్ మందు ఇవ్వలేదని విధుల్లో ఉన్న సిబ్బంది బాధితుల కుటుంబ సభ్యులకు వివరించే ప్రయత్నం చేయగా, తాము తీసుకొచ్చిన మందులు డస్ట్ బిన్ లో వేశారని అక్కడ ఉన్న చెత్త బుట్టను పరిశీలించగా అందులో షుగర్ మందులు లభ్యమయ్యాయి. బిపి తో ఉన్న పేషెంట్ కు షుగర్ మందులు ఇచ్చిన కారణంగానే అవి వాడడంతో పద్మ షుగర్ లెవెల్స్ పడిపోయి అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిందని కుటుంబ సభ్యులు ప్రభుత్వ వైశ్యాల వద్ద సిబ్బందిని నిలదీశారు. ఆసుపత్రిలో వైద్యాధికారి లేకపోవడం విశేషం. విధుల్లో ఉన్న సిబ్బంది వారికి నచ్చుజెప్పే ప్రయత్నం చేశారు. బాధితురాలు పరిస్థితి ప్రమాదకరంగా మారుతోందని కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతుండగా, ఆమె పరిస్థితి కొంత మెరుగ్గానే ఉందని ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని వైద్య సిబ్బంది చెబుతున్నారని బాధితుల కుటుంబ సభ్యులు మీడియా ప్రతినిధులతో వాపోయారు. కనీసం వైద్యశాలలో రోగులకు అత్యవసర సమయంలో పెట్టవలసిన సెలైన్ బాటిల్ సైతం అందుబాటులో లేకపోవడంతో బయట మెడికల్ షాపుల నుండి అప్పటికప్పుడు స్థానిక వైద్య సిబ్బంది సెలూన్ బాటిల్ తెప్పించి బాధితురాలికి చికిత్స చేయడం కొసమెరుపు. బీపీ మాతల కోసం వెళ్లిన పేషెంట్ కు షుగర్ మాత్రలు ఇచ్చి ఆమె అస్వస్థతకు కారణమైన వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# తెలంగాణలో రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌దే అధికారం

**-ఏఐసీసీ స్పోక్ పర్సన్ డాలి శర్మ**



**పరకాల, నవంబర్ 2, మనం న్యూస్ :** పరకాల పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యం లో పత్రికా సమావేశం నిర్వహించారు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ స్పోక్ పర్సన్ డాలి శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో కల్వకుంట్ల ఫ్యామిలీ కాదు కాదు స్కామిలి అని హెద్దెవ చేశారు. ఫ్యామిలీ మొత్తం ఏటీఎంల వాడుకున్నారని, నిరుద్యోగులను దళితులను బీసీలను గిరిజనులను అన్ని రకాల సామాజిక వర్గాలను మోసం చేశారని, పేపర్ లీక్ లతో వరంగల్ జిల్లాకు చెందిన ప్రవళిక అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆమె ఆత్మహత్యను కూడా తప్పుదోవ పట్టిస్తూ అవమానించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని జీవితం ముఖ్యమని సూచించారు. బిజెపి బీఆర్ఎస్ రెండు ఒకటేనని, ఇద్దరు కలిసి కాంగ్రెసును ఓడించాలని అనుకుంటు న్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడా నికి మందు డబ్బులు పంచాలని చూస్తుం దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల కోసం బడుగు బలహీన వర్గాల కోసం ఆదివాసుల కోసం దళితుల కోసం పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణలో కచ్చితంగా 80 సీట్లకు పైగా సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం చేసిన వైద్యునిపై చర్య తీసుకోవాలి



**నర్సంపేట, నవంబర్ 2, మనం న్యూస్ :** నర్సంపేట పట్టణంలో వందన నర్సింగ్ హోమ్ ప్రసూతి మరియు జనరల్ దవాఖానాలో బాలింత మృతి చెందిన సంఘటన వెలుగులోనికి వచ్చింది..వివరాల్లోకి వెళితే పులిపాటి ఉమా స్రవంతి (28)నిండు గర్భిణీ తో గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు సమయంలోనర్సంపేట పట్టణంలో గల వందన నర్సింగ్ హోమ్ ఆస్పత్రిలో చేర్చగా వెంటనే ఆపరేషన్ చేయగా కవలలు(మగ )జన్మించారని తెలిపినారు .శుక్రవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో బాలింతకు ఏకధాటిగా ఇంజెక్షన్లు వేయడం తో వెంటనే మృతి చెందినట్లు స్రవంతి బంధువులు తెలియజేశారు. స్రవంతి భర్త నాగరాజు, ఒకకూతురు ఉన్నట్లు తెల్పినారు.కుటుంబ బంధువులు ఆస్పత్రి ముందు బైటాయించి స్రవంతి మృతికి కారకుడైన రాజారామ్ డాక్టర్ ను అరెస్ట్ చేసి న్యాయం జరిగేలా చూడాలని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా వైద్యాధికారి వందన నర్సింగ్ హోమ్ ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఆరోగ్యం బాగాలేదని ఆస్పత్రికి వస్తే డాక్టర్లు సరైన వైద్యం చేయక ప్రజల ప్రాణాలు తీస్తూన్నారని అలాంటి అవగాహన లేని, సరైన విద్య లేని డాక్టర్ల పైచర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని అన్నారు. స్రవంతికి కుటుంబానికి ఆదుకోవాలన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించండి

### -కాంగ్రెస్ మండల పార్టీ గౌరవ అధ్యక్షుడు పడిదల ప్రకాష్ రావు



**మొగుళ్లపల్లి, నవంబర్ 2, మనం న్యూస్ :** దేశంలో, రాష్ట్రంలో నియంతృత్వ పోకడలతో అవినీతి దోపిడీ చేస్తున్న బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని కాంగ్రెస్ పార్టీ మండల గౌరవ అధ్యక్షుడు పడిదల ప్రకాష్ రావు అన్నారు. గురువారం ఆయన కాంగ్రెస్ బృందంతో కలిసి మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మద్యానికి,నోటుకు, కులానికి, మతానికి లోబడకుండా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. తెలంగాణలో ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటే అద్భుతమైన తెలంగాణ సమాజాన్ని నిర్మించుకోవచ్చన్నారు. గత ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్ పార్టీలో ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదో నిలదీయాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు ఎక్కడని ప్రశ్నించారు. రైతు రుణమాఫీ, దళిత బంధు, కౌలు రైతులకు ఆర్థిక సహాయం, పంటల బీమా, ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్లు, 15 లక్షల నల్లధనం అంశాలపై పాలకులను నిలదీయాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలు హనుమంతుని తోకల పెరుగుతున్నాయే తప్ప పరిష్కారం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, మండల అధికార ప్రతినిధి నిరటి మహేందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రపు అన్నారెడ్డి, నాయకులు బండారి బిక్షపతి, వనం తిరుపతి, వనం రాకేష్, కొడారి పెద్ద రాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలి

### చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్



**మొగుళ్లపల్లి, నవంబర్ 2, మనం న్యూస్ :** కాంగ్రెస్ తో 60 ఏళ్లు పడ్డ బాధలు మళ్లీ పడోద్దని, ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాలని చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ అన్నారు. బుధవారం రాత్రి ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇస్సిపేట గ్రామంలో, గురువారం ఉదయం 5:30 గంటలకు పాత ఇస్సిపేట గ్రామంలో తన అనుచర బృందంతో కలిసి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ..ఆయన ప్రచారాన్ని కొనసాగించారు. అనంతరం ఆయన ప్రజలతో మమేకమై మాట్లాడారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కష్టపడి బంగారు తెలంగాణగా మార్చుకుందా మనే క్రమంలో కరోనా అనే మహమ్మారి వ్యాధి సంభవించిందని, ప్రస్తుతం కోలు కుంటున్న తెలంగాణను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే ప్రజలు మళ్లీ బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. తెలంగాణ తెచ్చిన పార్టీని బలపరిస్తే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బంగారు తెలంగాణకు బాటలు పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాత ఇస్సిపేట సర్పంచ్ బొచ్చు సరళ శ్రీనివాస్, బీఆర్ఎస్ ఇస్సిపేట గ్రామ అధ్యక్షులు పొన్నాల జయపాల్ రెడ్డి, డైరెక్టర్ సంజీవరెడ్డి, నాయకులు సంజీవరెడ్డి, చిన్న రాజిరెడ్డి, బాల్ రెడ్డి, పసరగొండ స్వామి, జన్నే కమలాకర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఇంటింటికి బొట్టు కార్యక్రమం



**పాలకుర్తి, నవంబర్ 2, మనం న్యూస్ :** వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మండలంలోని మల్లంపల్లి గ్రామంలో ఇంటింటికి బొట్టు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించిన జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు. గ్రామం లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులతో కలిసి నినాదాలు చేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అడిగారు. ఓట్ల కోసం ఇండ్ల ముందుకు వచ్చిన బిఆర్ఎస్ బృందానికి జనాలు అపూర్వ స్వాగతాలు పడుతున్నారని, ప్రతి ఒక్కరూ దయాకర్ రావు కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.పార్టీ ఎన్నికల పరిశీలకుడు పుల్లూరి అశోక్ కుమార్ మండల ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీల అధ్యక్షులు పోశాల వెంకన్న, గుగులోత్ ధర్మ వెంకన్న, పెండ్లి మనోహర్, ఎంపిటిసి గుగులోత్ వసంత జుమ్మిలాల్, సర్పంచ్ లు గుగులోత్ వాలు నాయక్, బానోత్ మహేందర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కో - ఆర్డినేటర్ మల్లేష్ గర్వందుల, నాయకులు సంపతి శ్రీపాల్ రెడ్డి, ఉరుమడ్ల రాజన్న,పుర్మ రఘుపాల్ రెడ్డి, గ్రామ రైతు కో ఆర్డినేటర్ గర్వందుల మధు,తంగేళ్ళపల్లి యాకయ్య ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు కొరిపెల్లి రామిరెడ్డి,దయ్యాల సుధాకర్, తాళ్లపెల్లి యాకయ్య, పార్టీ నాయకులు నాయకులు గర్వందుల వీరాస్వామి, దిండిగాల వెంకన్న, తాళ్ళపల్లి సోమయ్య, తాళ్లపల్లి దుబ్బ యాకయ్య, వంగాల సోమయ్య, తాళ్లపల్లి సమ్మయ్య పాల్గొన్నారు.

## వేల్పుల కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజయ్య



**చిల్పూర్, నవంబర్ 2, మనం న్యూస్ :** చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన వేల్పుల కొమురయ్య ఇటీవల మృతి చెందారు. మృతి చెందిన వేల్పుల కొమురయ్య కుటుంబ సభ్యులను స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గురువారం పరామర్శించారు. చిల్పూర్ మండలం బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య తండ్రి కొమురయ్య మృతి తీరని లోటని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. కొమురయ్య కుటుంబాని అన్ని విధాల ఆదుకుంటావని ఆయన అన్నారు. ఎమ్మెల్యే రాజయ్య తో పాటు మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## చిన్న పెండ్యాలలో ఓటు హక్కు పై అవగాహన సదస్సు




**చిల్పూర్, నవంబర్ 2, మనం న్యూస్:** మండలంలోని చిన్న పెండ్యాల లో ఓటు హక్కు పై అవగాహన సదస్సును తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, పౌర సమాచార శాఖ అధికారుల ఆదేశానుసారం మండలంలోని చిన్న పెండ్యాల లో బస్టాండ్ వద్ద ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తెలిపారు. ఓటు హక్కు పై ఆటలు, మాటలు, పాటలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా కళాకారులకు నేతృత్వం వహిస్తున్న పినమల్ల సాంబయ్య మాట్లాడుతూ ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, అలాంటి ఓటును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గడిపే బాలయ్య, తిప్పర్తి శ్రీనివాసులు, బొమ్మెర రవి, భావనలపల్లి చిరంజీవి, ముక్కర సంపత్ కుమార్, చిన్న పెండ్యాల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్‌లో చేరిక



**పాలకుర్తి, నవంబర్ 02, మనం న్యూస్ :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమ నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో గురువారం చేరినారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన వారందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. బిఆర్ ఎస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు జీడి హరీష్, దేవరుప్పుల మండలం, రామోజీ గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు మేడ నర్సయ్య మేడ ఎలేందర్, లకావత్ తండా గ్రామ అజ్మీర భూక్య, అజ్మీర సుమన్, సీతతండా గ్రామ రాజశేఖర్, ప్రకాష్, వెంకన్న, దేవుని గుట్ట తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు ధారావత్ పాత్తి, భీమా, కిషన్, యాదగిరి, బిచ్య, యాదగిరి తదితరులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఓరుగల్లు తూర్పు చరిత్రలో ఇదో నూతన అధ్యాయం






**- పాస్టర్ల అందరూ ఒకటై ఎమ్మెల్యే నరేందర్ మద్దతు**

**- ముక్తకంఠంతో ఎమ్మెల్యే గెలుపుకు ఆశీర్వాదం**

**వరంగల్, నవంబర్ 2, మనం న్యూస్ :** వరంగల్ క్రిస్టియన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవకుల సదస్సు ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరైనారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పాస్టర్లందరు ఏకకంఠంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో గెలవాలని ఆశీర్వాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ మీరు యూనిటీగా ఉంటే వరంగల్ తూర్పు నియోజకవర్గ క్రిస్టియానిటికి లాభం జరుగుతుందని అందరు కలిసికట్టుగా ఉండాలని కోరుకుంటున్నా, నేడు మీరు అంతా ఒక సమూహంలా ఏర్పడి నన్ను దివించడానికి వచ్చినందుకు ధన్యవాదాలు, మీకు సమాధుల తోట, క్రిస్టియన్ భవన్ ఏర్పాటు చేసే జిమ్మేదారి నాది, పాస్టర్స్ సంఘ సభ్యులను దివిస్తారు కానీ ఆ పాస్టర్స్ ను ఆ ప్రభువు ఆశీర్వదిస్తారు నిరుపేదలైన పాస్టర్స్ కు డబల్ బెడ్ రూమ్ అందించాలని సలహా నేను ఇచ్చాను ఆ దిశగా ఎంపిక జరిగింది పాస్టర్స్, క్రిస్టియన్ సొసైటీతో పాటు వక్తిగత అవసరాలు ఎం ఉన్నా అన్నింటికీ అండగా ఉంటా నాకు కుల మత బేధాలు లేవు ఆపతి అని వచ్చినవారికి సేవ చేయడమే నాకు ప్రజల ఆశీర్వాదంతో నేను కార్పొరేటర్ మేయర్ ఎమ్మెల్యే అయ్యాను ఒక్కసారి నన్ను నిలబెట్టండి 5 ఏండ్లు మిమ్మల్ని కాపాడుతా క్రిస్టియన్ సొసైటీకి అండగా ఉంటా అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తా నిండైన ఆశీర్వాదాలు నాకు అందజేయండి మీ సంఘ సభ్యులకు మీరు చెప్పి నా గెలుపుకు తోడ్పాటునందించండి కారు గుర్తుపై ఓటువేసి గెలిపించాలి మీ ఆశీర్వాదంలో గొప్పగా గెలుస్తాను అనే నమ్మకం ఉందన్నారు.

# కెసిఆర్ మాటలను నమ్మొద్దు..

**-అందుబాటులో ఉంటా అభివృద్ధి చేస్తా..**

**-బిజెపి పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండె విజయ రామారావు**



**ధర్మసాగర్, నవంబర్ 2, మనం న్యూస్ :** ముఖ్యమంత్రి కేసీఆర్ ఓట్ల కోసం అనేక హామీలు ఇస్తున్నాడని, ఆయన మాటలను ప్రజలు నమ్మొద్దని బిజెపి పార్టీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండె విజయ రామారావు అన్నారు. గురువారం ధర్మసాగర్ మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండె విజయరామరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం గ్రామ గ్రామాన కమిటీలు వేస్తూ, ప్రజల్ని చైతన్యవంతులను చేయడంలో తన వంతు పాత్రను పోషించానని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా అనేక ఉద్యమాలను చేపట్టి రాష్ట్ర సాధన జరిగే వరకు అహర్నిశలు కృషి చేశానని ఆయన తెలిపారు. రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో తెలంగాణను వ్యతిరేకించిన ద్రోహులను మంత్రివర్గంలోకి తీసుకొని, తెలంగాణ కోసం కొట్లాడిన ఉద్యమకారులను ముఖ్యమంత్రి కెసిఆర్ బయటికి పంపించాడని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఓట్ల కోసం ప్రజలకు హామీలు ఇవ్వడం ,అధికారంలోకి రాగానే విస్మరించడం ఆయనకు అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు .బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిందని ఆయన అన్నారు. గతంలో తాను మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన సందర్భంలో అర్హులైన పేదలకు నివేషణ స్థలాలు, ఇండ్ల నిర్మాణం , గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం చిత్తశుద్ధితో పని చేశానని డాక్టర్ గుండె విజయరామారావు గుర్తు చేశారు. పది సంవత్సరాలుగా వివిధ పదవులను అనుభవిస్తున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యలు గ్రామాల అభివృద్ధికి చేసిన దాఖలాలు కనిపించడం లేదన్నారు.సుదీర్ఘకాలం ప్రజాక్షేత్రంలో ఉన్నానని ,అందరికీ అందుబాటులో ఉంటూ,ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందు వరుసలో ఉంటానని డాక్టర్ జివిఆర్ అన్నారు. ఈ నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ కమలం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గంకిడి శ్రీనివాస్ రెడ్డి ,భాజపా దళిత మోర్చా పెద్దపెల్లి ఇంచార్జ్, చిలుక విజయరావు, జిల్లా నాయకులు గంకిడి వెంకటరెడ్డి, మండల ఓబీసీ అధ్యక్షులు పూల శ్రీనివాస్ ,నిమ్మ సుదర్శన్ రెడ్డి, నాగవెల్లి యుగంధర్, సోషల్ మీడియా మండల కన్వీనర్ శ్రీరాములు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆత్మల పండుగ వేడుకలు



**చెన్నారావుపేట, నవంబర్ 2, మనం న్యూస్ :** చెన్నారావుపేట మండలంలోని తిమ్మరాయనపాడ్ ఖాదర్ పేట సూర్యపేట తండా, క్రీస్తునగర్, నెంబర్ వన్ కాలనీ, లింగగిరి గ్రామాలలో గురువారం సమస్త ఆత్మల పండుగ (సమాధుల పండుగ) వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అలంకరించబడిన సమాధులపై పూలమాలలు, పువ్వులతో అలంకరించి క్యాండిల్స్ వెలిగించారు. అనంతరం తిమ్మరాయన పాడ్ లో ఫాదర్ యాగారెడ్డి, చెన్నారావుపేటలో పాస్ట్రేట్ చైర్మన్ రెవ ఇ సహోదర్ ఆత్మల శాంతి కోసం ప్రార్థనలు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 2న మృతి చెందిన పెద్దలను జ్ఞాపకం చేసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో కొండవీటి పావని ప్రదీప్, ఎటుకూరు దేవదానయ్య, యద్దనపల్లి జయరాజ్, ఏటుకూరి జయరాజ్, క్రిస్టోఫర్, విలియం బోట్టర్, నాగోతు అజయ్, పుట్టి భాస్కర్ , జోర్నెస్, నాగోతు జోజి,మంద నరేష్, విజయ్, వరంగల్ పాస్ట్రేట్ సెక్రెటరీ ఆకుల అశోక్, పాస్ట్రేట్ సెక్రెటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, మిషన్ అండ్ ఇవాంజలిజం సెక్రటరీ గట్ల రవీందర్, యూత్ సెక్రెటరీ గట్ల హనోక్, ట్రెజరర్ శంకేసి రంజిత్, సూర కార్తీక్, చీర రవి, జన్ను రవి, మహిళలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది



**నర్సంపేట : నవంబర్ 2, మనం న్యూస్ :** నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపురం వ్యాప్తంగా పెద్ది గెలుపే లక్ష్యంగా ప్రచారం చేస్తున్నామని గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిగా అశోక్ తెలియజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడు తు మొదటి ఓటు తెలంగాణ తెచ్చిన కెసిఆర్ కారు గుర్తుకే మా ఓటు అని కొత్త ఓటర్లు అంటున్నారని తెలియజేశారు.నియోజకవర్గ మును అభివృద్ధి చేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి అభిమానంతో ,పాకాల చెరువులోకి గోదావరి జనాలు తీసుకొచ్చిన పెద్దికి కృతజ్ఞత ఓటుతో రుణం తీర్చుకుంటాం అని రైతాంగం విశ్వాసం వ్యక్తం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలోఖానాపురం మండల కేంద్రంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, ఉపసర్పంచ్ మేడిద కుమార్ ఇంటిఇంటికి వెళ్లి ఓటు ఆడినామని అన్నారు.

# సొంత ఇలాఖాలో దుద్దిళ్లకు ఎదురుగాలి

**-ధన్వాడలో ఖాళీ అవుతున్న కాంగ్రెస్ పార్టీ**

**-బీఆర్ఎస్‌లో చేరుతున్న దుద్దిళ్ల అనుచరులు**

**-తూర్పులో కారు స్పీడ్‌కు బేజారైన కాంగ్రెస్**



**కాటారం, నవంబర్ 2, మనం న్యూస్ :** మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సొంత ఇలాఖాలో ఎదురుగాలి వీస్తోంది. ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో దుద్దిళ్ల సొంతూరు నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్, మాజీ సర్పంచ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిదులు బీఆర్ఎస్ గూటికి చేరుతున్నారు. కాంగ్రెస్‌కు, దుద్దిళ్లకు కంచుకోటగా ఉన్న ధన్వాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుండటం దుద్దిళ్ల పట్టు కోల్పోతున్నట్లు తెలుస్తోంది. ధన్వాడ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోబర్ల వెంకటరమణ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్‌లో చేరగా తాజాగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ధన్వాడ సర్పంచ్ జంగిలి నరేష్ బీఆర్ఎస్‌పార్టీలో చేరగా ఆయనకు బీఆర్ఎస్ పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్పర్సన్ జక్కు శ్రీకర్షిణి రాకెష్ లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా గత 30ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించడంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబుకు అత్యంత సన్నిహితుడైన వెంకట రమణతో పాటు ప్రస్తుత గ్రామసర్పంచ్ నరేష్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్‌లో చేరడం దుద్దిళ్లకు బిగ్ షాక్ తగిలినట్లు అయింది. కాటారం మండలం నుంచి బారీగా బీఆర్ఎస్ పార్టీ లో చేరికల పర్వం కొనసాగుతుంటంతో మండలంలో కాంగ్రెస్ పట్టు కోల్పోతుంది.

## కాజీపేటలో టిఆర్ఎస్ కు బిగ్ షాక్

### -మాజీ కార్పొరేటర్ అశోక్ కాంగ్రెస్ లో చేరిక



**కాజీపేట, నవంబర్ 2, మనం న్యూస్** : 63 వ డివిజన్ బిఆర్ఎస్ కార్పొరేటర్ గా ఇటీవల పోటీ చేసి కొద్ది ఓట్లతో ఓడిపోయిన మాజీ కార్పొరేటర్ సోమిడికి చెందిన సుంచు అశోక్ బిఆర్ఎస్ కు రాజీనామా చేసి గురువారం కాంగ్రెస్ లో చేరారు. 62,63 డివిజన్ల లో మంచి పేరు ఉన్న సుంచు అశోక్ కాంగ్రెస్ లో చేరడం స్థానిక శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ కు ఇబ్బంది కలుగుతుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. ప్రజలలో మంచి పేరు ఉన్న అశోక్ కు కార్పొరేషన్ ఎన్నికలలో వినయ్ భాస్కర్ సహకరించలేదని, అశోక్ కు వ్యతిరేకంగా పని చేసిన బిఆర్ఎస్ నాయకులకు ఎమ్మెల్యే పెద్దపీట వేస్తూన్నారని భావించి అశోక్ కాంగ్రెస్ లో చేరినట్టు తెలుస్తుంది. కాజీపేటలో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరుటకు అనేక మంది చూస్తున్నట్టు తెలుస్తుంది.

## ఆర్థిక సాయం చేసిన శ్రీధర్మశాస్త్ర పరపతి సంఘం



**కాజీపేట, నవంబర్ 2, మనం న్యూస్ :** శ్రీధర్మశాస్త్ర పరపతి సంఘం కాజిపేట్ సభ్యుడు స్వర్గీయ సంజీవ్ ఇటీవల మరణించిన సందర్భంగా సంఘం తరఫున రూపాయలు 10.000/- సంజీవ కుమారులు రాజేందర్, శ్యామ్ లకు కమిటీ అధ్యక్షుడు బుర్ర జనార్ధన్ ఆధ్వర్యంలో గురువారం ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాల పురుషోత్తం రెడ్డి, పిల్లల కుమారస్వామి,ఆరూరి సాంబయ్య, బొమ్మెర విజయ్, కొండ రాజేందర్, బస్కే దశరథం, భద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయ కమిటి కన్వీనర్ గా వంశీధర్ రెడ్డి



**లింగాల ఘనపురం, నవంబర్ 2, మనం న్యూస్ :** సాధారణ శాసన సభ ఎన్నికల నిమిత్తంగా మండల సమన్వయ కమిటి కన్వీనర్ గా స్థానిక జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డిని నియమిస్తూ గురువారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి ప్రకటించారు.

# మాదాసు వస్తానంటే భారత రాష్ట్ర సమితిలోకి ఆహ్వానిస్తాం




**స్టేషన్ ఘన్పూర్, నవంబర్ 2, మనం న్యూస్ :** గన్పూర్ నియోజకవర్గంలో మాదాసు వెంకటేశు బిజెపిలో ఉండి అనేకమందికి సేవా కార్యక్రమాలు నిర్వహించారని ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకున్నారని అలాంటి నాయకుడు మరియు ఈ ప్రాంత నివాసి మాదాస్ వెంకటేశు భారత రాష్ట్ర సమితిలోకి వస్తానంటే తప్పకుండా ఆహ్వానిస్తామని భారత రాష్ట్ర సమితి నాయకులు తెలిపారు. మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో కాంగ్రెస్ బిజెపి ఇతర పార్టీలను చాలామంది కడియం శ్రీ నాయకత్వాన్ని బలపరుస్తూ వస్తున్నారని అలాంటి వారికి తప్పకుండా అవకాశం కల్పిస్తామని కొత్త పాత అనే భేదం లేకుండా కలిసి పని చేస్తామని ముఖ్య నాయకులు అన్నారు. ఈ సందర్భంగా సిహెచ్ నరేందర్ రెడ్డి బెలిదే వెంకన్న. సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సారంగపాణి.ఎంపిటిసి లతా శంకర్. నెమలికొండ ఎంపీటీసీ రజాక్ యాదవ్ మాజీ జడ్పీటీసీ రాజేష్ నాయక్. మాట్లాడుతూ కడియం శ్రీహరి అంటే స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఒక బ్రాండ్ అని ఆయన మచ్చలేని నాయకుడని ఆయన కోసం ఏ పార్టీలో నుండి వచ్చిన తప్పకుండా స్వాగతం పలుకుతామని నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేసే నాయకులు ఎవరైనా వివిధ పార్టీలను వస్తే తప్పకుండా ఆహ్వానం పలుకుతామని వారన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతున్నదని వివిధ ప్రజా సంక్షేమ పథకాల అమలవుతున్నాయని వాడిని నచ్చిన నాయకులు వస్తుంటే ఎందుకు వద్దంటామంటూ వారన్నారు. ఈ నియోజకవర్గంలో కచ్చితంగా కడియం శ్రీహరి గెలుస్తాడని తెలుపు కోసమనికమంది కార్యకర్తలు పని చేస్తున్నారని వారికి తప్పకుండా రానున్న రోజులలో ప్రాధాన్యత సముచితస్థానం న్యాయం జరుగుతుందని వారన్నారు.

# నామినేషన్ ప్రక్రియకు పకడ్బందీ ఏర్పాట్లు

### -జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య



**వరంగల్, నవంబర్ 2, మనం ప్రతినిధి :** రాష్ట్ర శాసన సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గంలో శుక్రవారం నుండి జరగబోవు నామినేషన్ ప్రక్రియలో భాగంగా వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకాడే, ఏఆర్ఓ విద్యాసాగర్ సంబంధిత ఎన్నికల సిబ్బందితో కలిసి వర్ధన్నపేట్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని, క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదిన నోటిఫికేషన్ ప్రకటించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవు తుందని, నవంబర్ 10వ తేదీన నామినేషన్ల స్వీకరణ ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్లను నవంబర్ 10 వ తేదీ సాయంత్రం 3:00 గంటల లోగా వేయాలన్నారు. కార్యాలయ పని దినాల్లో నవంబర్ 3 వ తేదీ నుంచి 10 వ తేదీ వరకూ ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకూ నామినేషన్ లు స్వీకరిస్తామని అన్నారు. 13 వ తేదీన నామినేషన్ ల స్క్రూటినీ ఉంటుందన్నారు. 15 వ తేదీన నామినేషన్ ల ఉపసంహరణ కు తుది గడువని చెప్పారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల సౌకర్యార్థం నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు అభ్యర్థులు తమ నామినేషన్లను హెల్ప్ డెస్క్ లో చెక్ చేయించుకోవాలన్నారు. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు నామినేషన్ సెట్లను దాఖలు చేయవచ్చని తెలిపారు. నామినేషన్ ల దాఖలుకు అభ్యర్థితో పాటు 5 గురికి ( 1+4) కు మాత్రమే అనుమతి ఉందన్నారు. నామినేషన్ కేంద్రం నుంచి 100 మీటర్ల దూరం వరకు బారికేడ్లు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలు పటిష్ట బందోబస్తు నడుమ ఈ ప్రక్రియ నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంతున్నామన్నారు. నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరం నుండి కేవలం 3 వాహనాలనే అనుమతిస్తామని చెప్పారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకారం అందించాలన్నారు. అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎక్స్పెండేచర్ మోనిటరింగ్ టీం, స్టాటిక్ సర్వైలెన్సు టీం, వీడియో సర్వ్ లెన్స్ టీం, వీడియో వివింగ్ టీం లతో సమావేశమై ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తూ అభ్యర్థుల ఖర్చులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి సంజీవ్ రెడ్డి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన కలెక్టర్ ప్రావీణ్య





**వర్ధన్నపేట, నవంబర్ 2, మనం న్యూస్ :** యూనియన్ బ్యాంక్ ఆద్వర్యంలో వర్ధన్నపేట మండలం ఇల్లంద కస్తూరిబా బాలిక విద్యాలయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖెడే, జిల్లా విద్యాశాఖాధికారి డి వాసంతి లతో కలసి ప్రారంభించారు. 360 మంది విద్యార్థులు కలిగిన ఈ విద్యాలయనికి 2 లక్షల రూపాయలతో బాలికల మూత్రశాలలు, టాయిలెట్స్ ను ఆధునికరించడం జరిగింది. బాలికల నెలసరికి అవసరమగు సిఫ్టీ నాప్కిన్స్ తయారీ కోసము 20 వేల రూపాయల విలువ కలిగిన వెండింగ్ మిషన్స్ ను అందించిన యూనియన్ బ్యాంక్ అధికారులను కలెక్టర్ అభినందిస్తూ, భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను ఇతర పాఠశాలలకి విస్తరింపచేయాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ 10వ, ఇంటర్మీడియట్ తరగతుల విద్యార్థులకి విద్యాపరమైన సూచనలు తెలియ జేస్తూ మార్చిలో జరుగబోయే వార్షిక పరీక్షలకు మానసికంగా సిద్ధం కావాలని, మెరుగైన ఫలితాలతో జిల్లాని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ నెల 3వ తేదీన జరుగబోయే స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్ మెంట్ సర్వే - సిఈఏఎస్ కి సంబందించి ఏర్పాట్లను పర్యవేక్షించి, తగు సూచనలి చ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు అధికారులు, కస్తూరి బా విద్యాలయ ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ లోకి చేరిన సీనియర్ జర్నలిస్టు భాస్కర్, వైసిపి నాయకుడు చిరంజీవి..



**నర్మెట్ట, నవంబర్ 2, మనం న్యూస్ :** బిఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆర్ గారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై భారీగా జనగామ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి డా పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్నారు. నర్మెట్ట మండల సీనియర్ జర్నలిస్టు కొంపెల్లి భాస్కర్, వైయస్సార్సీపి జిల్లా నాయకుడు కంతి చిరంజీవి ఆధ్వర్యంలో వెల్దండ గ్రామంలో పలు పార్టీల నుండి సుమారు 100 మంది డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకోవడం జరిగింది. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నర్మెట్ట తరిగొప్పుల మండలాల కోఆర్డినేటర్ పెద్దిరాజిరెడ్డి, నర్మెట్ట మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఉమ్మడి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పిటిసి మాలోత్ శ్రీనివాస్, జడ్పీ కో ఆప్షన్ ఎండి గౌస్, సీనియర్ నాయకులు సుధాకర్, వెల్దండ గ్రామ సర్పంచ్ నర్ర వెంకటరమణారెడ్డి, వైస్ ఎంపీపీ మంకెన అగిరెడ్డి, నాయకులు జంగిటి అంజయ్య, కంతి రాజలింగం, బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్ రెడ్డి, గడపురం శశిరత్ గారు, గ్రామ అధ్యక్షుడు బైరగోని రవీందర్ గౌడ్ గారు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చేర్యాల చేర్యాల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ వంగ భూపాల్ రెడ్డి, నాయకులు పుట్ట నర్సిహ్ములు, కాదనూరి అమర్నాథ్, జాజాల వెంకటరత్నం, కళ్యాణ మల్లేశం, గూటం మనోహర్, బుషి కర్ణాకర్ రెడ్డి, బైరగోని మోహన్ గౌడ్, పాకనాటి శ్రీనివాస్, పులిగిల్ల రాజు, మంద వాసు రెడ్డి, శాడ ప్రభాకర్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేసి చూపిస్తా..!!

### -మావోయిస్టుల ఇలాకాలో బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం..!!

### -సరిహద్దు అటవీ గ్రామాల్లో బిఆర్ఎస్ అభ్యర్థి విస్తృత ప్రచారం...!!

**వెంకటాపురం నూగురు, అక్టోబర్ 2, మనం న్యూస్ :** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తనను భద్రాచలం ఎమ్మెల్యేగా గెలిపించి ఒక అవకాశం ఇవ్వాలని భద్రాద్రి నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకటరావు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వెంకటాపురం మండలం ఆలుబాక అటవీ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో ఆయన విస్తృత పర్యటన జరిపారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో ఆదివాసీలను కలిసిన ఆయన భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తానన్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల ఓ గిరిజనుడిగా తనకు అవగాహన ఉన్నదని, ఆయా సమస్యలను పరిష్కరించడంలో తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెల్ల వెంకటరావు ఆదివాసీలకు హామీ ఇచ్చారు. అభివృద్ధికి దూరంగా ఉన్న ఆదివాసి గ్రామాల్లో, జీవితాల్లో మరిన్ని వెలుగులు నింపేలా తనకు అవకాశం ఇస్తే కృషి చేస్తానని వారికి వివరించారు. అటవీ గ్రామాలైన కలిపాక, తిప్పాపురం, కొత్త గుంపు, సీతారాంపురం, ముత్తారం గిరిజన గ్రామాల్లో ఆదివాసితో కలిసి ఆయన కలియ తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిప్పాపురం పంచాయతీని తాను దత్తత తీసుకొని ఆ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. మావోయిస్టుల ఇలా కాగా భావించే ఈ మారుమూల గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో బీఆర్ఎస్ శ్రేణులతో పాటు స్థానిక గిరిజనులు సైతం ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో వెంకటాపురం వాజేడు మండలాల ఎన్నికల కన్వీనర్ బోదబోయిన బుచ్చయ్య కో కన్వీనర్ గొడవర్తి నరసింహమూర్తి బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు, సర్పంచులు పూజారి ఆదిలక్ష్మి, సోడి రాధా, బాడిస సత్యం, ఉప సర్పంచ్లు బానారి సమ్మక్క, చంద్రరావు, లక్ష్మయ్య, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పిల్లారి శెట్టి మురళి, ముడుంబా శ్రీనివాస్, ముస్తఫా, సుంకర చంటి, వినోద్, సత్యనారాయణ పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి







### - కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

### -స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

### -నామినేషన్ స్వీకరణకు ముందస్తుగా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో డ్రై రన్ నిర్వహించాలి

**ములుగు, నవంబర్ 2, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లను స్వీకరించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ములుగు ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన ములుగు రిటర్నింగ్ అధికారి కార్యాలయంను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి సందర్శించి, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ ప్రక్రియపై సమీక్షించారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలవుతుందని, నవంబర్ 3 నుంచి రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఈ సందర్భంగా నామినేషన్ ల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. నామినేషన్ ఫారంలు ఆన్ లైన్ లో, రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, అభ్యర్థి నూతన ఫోటో, అఫిడవిట్ తో సహా నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థికి ఎన్నికల కమిషన్ నిబంధనలు, ఎన్నికల ఖర్చు వివరాలు, రేట్ చార్ట్, ఎన్నికల వ్యయ రిజిస్టర్ లు, ఓటరు జాబితా సంబంధించిన పూర్తి సమాచారం అందజేయా లని, నామినేషన్ కి వచ్చే సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు చేయడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. మనకు ప్రతిరోజు వచ్చే నామినేషన్ వివరాలు నోటీస్ బోర్డ్ పై ప్రదర్శించాలని, అభ్యర్థుల యొక్క అఫిడవిట్ ను ఎవరైనా సవాల్ చేస్తూ కౌంటర్ దాఖలు చేస్తే ఆ వివరాలు సైతం నోటీసు బోర్డులో ప్రదర్శించాలని కలెక్టర్ తెలిపారు. రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించే సమయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, నామినేషన్ సమర్పించే సమయంలో అభ్యర్థి తన పేరును బ్యాలెట్ పేపర్ పై తెలుగులో తప్పనిసరిగా ఎలా రాయాలో తెలియజేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సీసీ కెమెరాలు అందుబాటులో ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ అంశంపై రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ముందస్తుగా డ్రై రన్ నిర్వహించాలని, మ్యాన్యువల్స్ సంపూర్ణంగా చదవాలని, ఎవరికి పక్షపాతం లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు రిటర్నింగ్ అధికారి ఐటిడిఎ పీఓ అంకిత్, ములుగు తాహసిల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం సిబ్బంది డిటి లు అనిల్, చైతన్య, విజయ్ కుమార్, ఈడిఎం దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలసాని యువ నేతపై మావోయిస్టుల అల్టిమేటం!!

### -భూధందాలు, సెటిల్మెంట్లపై మావోయిస్టుల లేఖ!!

### -తీరు మార్చుకోకపోతే ప్రజల చేతిలో శిక్ష తప్పదు అంటూ హెచ్చరికలు !!

### -వెంకటాపురం వాజేడు మండలాల ఏరియా కమిటీ కార్యదర్శి పేరుతో లేఖ



భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)

వెంకటాపురం-వాజేడు ఏరియా కమిటీ

పత్రికా ప్రకటన తేది: 03-11-2023

**వెంకటాపురం నూగురు, అక్టోబర్ 2, మనం న్యూస్ :** మండలానికి చెందిన మాజీ బీఆర్ఎస్ యువనేతపై మావోయిస్టుల పేరుతో గురువారం మీడియాకు ఓ లేఖ విడుదలైంది. బాలసాని కుటుంబానికి చెందిన యువనేత ఆగడాలు అధికమయ్యాయి అంటూ వెంకటాపురం వాజేడు మండలాల మావోయిస్టు పార్టీ కార్యదర్శి సుధాకర్ పేరుతో ఈ లేఖ విడుదలైంది. ఏ యువ నేత మొన్నటి వరకు అధికార పార్టీలో ఉంటూ వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోతుందనే భయంతో ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరాడని ఆ లేఖలో విమర్శించారు. భూ దందాలు ఇసుక సెటిల్మెంట్లు ప్రైవేట్ పంచాయతీలకు సదరు యువ నేత తనకు అధిక మొత్తంలో నగదు ముట్ట చెప్పే వారికే వత్తాసు పలుకుతూ అక్రమాలకు, అన్యాయాలకు పాల్పడుతున్నాడని విమర్శించారు. మండల కేంద్రంలో ప్రధాన రహదారి గుండా ఉండే ఖాళీ స్థలాలకు విలువ పెరుగుతుండడంతో వివిధ భూముల్లో తన అనుకూలమైన వ్యక్తులతో ఆ స్థలాల విషయంలో వివాదాలు సృష్టిస్తూ తాను ఆర్థికంగా లబ్ధి పొంది అనేక వివాదాలకు కారణమవుతున్నాడని లేఖలో విమర్శించారు. ఈ యువనేతే కాకుండా బాలసాని కుటుంబీకులు కొందరు వెంకటాపురం మండలంలో తమ ఆధిపత్యాన్ని చలాయిస్తూ తమకు అనుకూలంగా లేని వారిపై అరాచకాలకు పాల్పడుతూ ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. బాలసా కుటుంబీకులు చుట్టుపక్కల గ్రామాల్లో సైతం వివాదాలు సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. వీరికి పోలీసులు వత్తాసు పరుగుతున్నారని, వారిని అడ్డం పెట్టుకొని వీరి ఆగడాలు మితిమీరిపోయాయని విమర్శించారు. మండలంలోని పలు గ్రామాల్లో లేనిపోని వివాదాలు సృష్టిస్తూ ఆర్థికంగా లబ్ధి పొందేలా అనేక సంఘటనల్లో బాలసాన్ని కుటుంబానికి చెందిన యువనేత తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నాడని ఆ లేఖలో పేర్కొన్నారు. సొంత సెటిల్మెంట్లతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న యువ నాయకుడు తన వైఖరి మార్చుకోకపోతే ప్రజల చేతిలో శిక్ష తప్పదని హెచ్చరించారు. కాగా బాలస్వామి యువనేత పేరుతో మావోయిస్టులు లేక విడుదల చేయడంతో వారి కుటుంబంలో ఆందోళన నెలకొన్నది. ఈ లేఖ ఉదంతం వెంకటాపురం వాజేడు మండలాల్లో సంచలనంగా మారింది. ఇప్పటివరకు మావోయిస్టు పార్టీ పేరుతో బాలసాని కుటుంబానికి నేరుగా ఎటువంటి హెచ్చరిక లేఖలు రాకపోగా, నేడు యువనేత పేరుతో లేఖ విడుదల కావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది.